క్లుప్తంగా

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని నాగాయపల్లి బీరప్ప ఆలయం వద్ద హైమాస్ట్ లైట్లను జెడ్పీటీసీ ఏశ వాణి, ఎంపీపీ బండ మల్లేశం ప్రారంభించారు. దాదాపు రూ.2 లక్షల విలువతో ఏర్పాటు చేసిన ఈ లైట్లను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, సర్పంచులు కట్కం మల్లేశం, టంపుల సుమన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొస్కుల రవి, గ్రామస్తులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

రుణాల ప్రొసీడింగ్స్ పంపిణీ



పొసీడింగ్స్ అందజేస్తున్న ఎంపీపీ వేణుగోపాల్

బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ 78 మహిళా స్వశక్తి సంఘాలకు 20,12,380 విలువ గల వడ్డీ లేని రుణాల ప్రొసీడింగ్స్ అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు ఆర్థిక అండ అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూలపల్లి స్వప్నాంజలి, ఐకేపీ సీసీ పర్శరామ్, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత



ప్రారంభిస్తున్న ఎంపీడీవో పి.లచ్చాలు

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు గురువారం చర్లపల్లి పురుషోత్తం అనే దాత తన తండ్రి శివరాజయ్య జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా బద్దెనపల్లి స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో పుట్టి లచ్చాలు ఎంపీటీసీ సిలివేరి ప్రసూనతో కలిసి వాటర్ ప్యూరిఫైర్‌ప్రారంభించి పరుషోత్తంను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా..



నగదు అందజేస్తున్న కట్టలింగంపేట గ్రామస్తులు

చందుర్తి: కట్టుకున్న భర్త అనారోగ్యంతో మృతి చెందగా, పిల్లలను పోషించలేక ఇబ్బంది పడుతున్న ఓ నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. మండలంలోని కట్ట లింగంపేట గ్రామానికి చెందిన గుడిపెల్లి తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భార్య రజితతో పాటు ముగ్గురు పిల్లల పోషణ భారమై ఇబ్బందులు పడుతుందని గుర్తించి గ్రామస్తులు రూ.53 వేల నగదును గురువారం అందజేశారు. ఈ నిరుపేద కుటుంబానికి దాతలు, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



కల్యాణానికి తండోప తండాలు

వేములవాడఅర్బన్: వేములవాడ రాజన్న ఆలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించే శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కన్నులారా చూసేందుకు భక్తులు తండోపతండాలుగా ఆలయానికి చేరుకుంటున్నారు. వివిధ ప్రాంతాల స్వామివారి కల్యాణం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గురువారం ఉదయం నుంచే రద్దీ ఎక్కువైంది. ఉదయం ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు కోడె మొక్కులు సమర్పించుకుని, స్వామివారిని దర్శించుకున్నారు. ఆనంతరం రాత్రి భక్తులు ఆలయ ఆవరణలోని ఓపెన్ స్లాబ్ వద్ద భక్తులు బస చేశారు.



రాజన్న ఆలయ ఆవరణలో బస చేసిన భక్తులు



కోడె మొక్కు చెల్లిస్తున్న భక్తులు



ధర్మగుండంలో స్నానాలు చేస్తున్న భక్తులు

లింక్ రోడ్లకు మోక్షమెప్పుడో..?

- గ్రామాల మధ్య అధ్వానంగా తయారైన రోడ్లు
- నిధుల కోసం ప్రజల ఎదురుచూపు

కోనరావుపేట: రెండు గ్రామాల మధ్య రహదారి వ్యవస్థ సక్రమంగా ఉంటే రవాణా పెరుగుతుంది. రెండు గ్రామాల మధ్య సంబంధాలు పెరుగుతాయి. అటువంటి అనుసంధాన రహదారులపై అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో పలు గ్రామాల మధ్య దూర భారం పెరుగుతోంది.

కోనరావుపేట మండలం మామిడిపల్లి నుంచి చందుర్తి మండలం బండపల్లికి వెళ్లాలంటే నేరుగా ఐదు కిలోమీటర్లు ఉంటుంది. ఈ రహదారి వెంబడి ప్రతి రోజూ రెండు గ్రామాల రైతులు, గీత కార్మికులు, ప్రజలు వెళ్తుంటారు. రహదారి సరిగా లేక బావుసాయిపేట మీదుగా వెళ్తున్నారు. ఈ రోడ్డును బాగు చేస్తే సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రెండు మండలాల మధ్య తగ్గనున్న దూరం

కోనరావుపేట మండలం మామిడిపల్లి-ఎగ్లల్ గ్రామాల మధ్య రోడ్డు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది. రోడ్డు బాగులేకపోవడంతో వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామం మీదుగా వెళ్లాల్సి వస్తోంది. ఈ దారిన వెళితే 12 కిలోమీటర్లు దూరం వస్తుంది. అదే రహదారి అయితే 8 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. పైగా సర్కిల్ కార్యాలయం చందుర్తి ఏర్పాటు చేయడంతో ఈ రోడ్డుపై వెళ్లడం తప్పనిసరైంది.

కంకరదారితో ఇబ్బందులు

ఇదే మండలంలోని రామన్నపేట గ్రామం మండలానికి సరిహద్దు గ్రామం. రామన్నపేట నుంచి సిరిసిల్ల నియోజకవర్గంలోని చంద్రగిరి, చంద్రంపేట గ్రామాలకు వెళ్లొచ్చు. ఈ గ్రామం నుంచి సుద్దాల వరకున్న సుమారు మూడు కిలోమీటర్ల దూరం కంకర తేలి వాహనాలు నడవలేని విధంగా ఉంది. ఈ రోడ్డును తారురోడ్డుగా మార్చాలని గ్రామస్తులు కొంతకాలంగా విజ్ఞప్తులు చేస్తునే ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిసారించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న రెండు మండలాల రహదారి

ఈ రహదారి చాలా ముఖ్యం



మండలంలోని మామిడిపల్లి గ్రామం నుంచి బండపల్లి వెళ్లేందుకు చాలాకాలం నుంచి రోడ్డు ఉంది. ఇది దగ్గరి దారి కావడంతో ద్విచక్ర వాహనదారులు ఇదే దారిలో వెళ్తుంటారు. రెండు గ్రామాల రైతులకు ఇది అత్యంత ముఖ్యమైంది. ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం.

– జవ్వాజి మల్లయ్య, గీత కార్మికుడు

ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం



మామిడిపల్లి గ్రామం నుంచి చందుర్తి మండలం ఎగ్లల్ గ్రామానికి పురాతనమైన కాలం నుంచి రహదారి ఉంది. ఈ రహదారిని తారురోడ్డుగా మార్చితే రెండు మండలాల మధ్య దూరభారం తగ్గుతుంది. ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులను కోరుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. ఇప్పటికైనా రోడ్డు ఆవశ్యకతను గుర్తించి నిధులు మంజూరు చేయాలి.

–సాసాల మల్లారెడ్డి, మామిడిపల్లి

పాడి రైతులకు శిక్షణ తరగతులు

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకల్లో భాగంగా పాడి రైతులకు రెండు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించారు. శాస్త్రీయ పద్ధతుల్లో పలు పశుగ్రాసాల సాగు విధానాల గురించి వివరించారు. పశు పోషణలో అజోల్లా పశుగ్రాసము వినియోగం, ప్రాముఖ్యత, పెంపక విధానం గురించి తెలియజేశారు. కళాశాలలో సాగు చేస్తున్న వివిధ రకాల పశుగ్రాసాల క్షేత్రాలను సందర్శించారు. పాడి రైతులు కొద్దిపాటి మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. కళాశాల అధ్యాపకులు డా.మాధవరావు, అసోసియేట్ డీన్ ఉమామేశ్వరి, శిక్షణ కోఆర్డినేటర్ ఉమారాజశేఖర్, ప్రొఫెసర్లు శాంతి, మాధవి, రామకృష్ణ పాల్గొన్నారు.

మామిడిపల్లిలో..

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల(పాలాస)కు చెందిన విద్యార్థినులు జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోనే ఉంటూ రైతులతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో అగ్గితెగులు ఆశించే అవకాశం ఉందని, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినులు రేష్మ, సాయిసౌమ్య, సాత్విక, సోనిక, శ్వేత పాల్గొన్నారు.



పాడిరైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్లు

ఉత్సాహంగా ఉల్లాసంగా మహిళా దినోత్సవం

వేములవాడఅర్బన్: మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపల్ మహిళా ప్రజాప్రతినిధులు, మెప్మా సిబ్బంది గురువారం ఆటల పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ప్రారంభించారు. కుర్చీ పరుగు, క్యారం, చెస్ పోటీల్లో కౌన్సిలర్లు కందుల శ్రీలత, కుమ్మరి శిరీష, రామతీర్థపు కళ్యాణి, అన్నారం ఉమారాణి, కోఆప్షన్ సభ్యులు లక్ష్మి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఎదురుగట్లలో..

వేములవాడరూరల్: మహిళా దినోత్సవం సందర్భంగా ఎదురుగట్ల గ్రామ పంచాయతీలో సర్పంచ్ కరుణాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి కేక్ కట్ చేశారు. కార్యదర్శి శ్యామల, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు లహరి, మహిళా సంఘాల సభ్యులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు సత్కారం



కుర్చీలాట ఆడుతున్న ప్రజాప్రతినిధులు

సిరిసిల్లఅర్బన్: బీఎస్పీ ఆధ్వర్యంలో పలు రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను గురువారం ఘనంగా సన్మానించారు. బీఎస్పీ పార్టీ జిల్లా మహిళా కన్వీనర్ లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి భాను, జిల్లా ఇంచార్జీ మునిందర్, జిల్లా అధ్యక్షుడు స్వామిగౌడ్, జిల్లా కార్యదర్శులు మహేందర్, మధుకర్, దర్శనం గంగాధర్, దేవేంద్ర, అప్సాన బేగం, శ్రీనివాస్, అంజయ్య, రాజబాబు, తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

కోనరావుపేట: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. రెండో విడత కంటివెలుగులో భాగంగా కనగర్తిలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గురువారం ప్రారంభించి, తాను కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ అంధరహిత సమాజ నిర్మాణం కోసమే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరికి ప్రముఖ వైద్య నిపుణుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించి మందులను, కళ్లద్దాలను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు సైతం చేయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య, సర్పంచ్ భారతి, ఎంపీటీసీ లక్ష్మి, ఎంపీడీవో రామకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ నర్సయ్య, వైద్యాధికారి వేణుమాధవ్, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, కంటివెలుగు అధికారి సందీప్, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, వార్డు సభ్యులు దేవరాజు, బడే అంజి, సోల్పాటి బాపురెడ్డి, కార్యదర్శి కవిత పాల్గొన్నారు.



కంటి పరీక్ష చేయించుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ

తంగళ్లపల్లి: మండలంలోని వేణుగోపాలపూర్, అంకుషాపూర్ గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను ఎంపీపీ పడిగెల మానస ప్రారంభించారు. సర్పంచులు బాలయ్య, ఎల్లవ్వ, వైస్ ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీ కుంటయ్య, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజన్న, నేరెళ్ల పీహెచ్‌సీ మెడికల్ అధికారి రేఖ పాల్గొన్నారు.

మద్దికుంటలో..

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంటలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ జనగామ భాగ్యశ్రీ గురువారం ప్రారంభించారు. వైద్యాధికారి గీతాంజలి, ఉపసర్పంచ్ భూమయ్య, హెచ్‌ఈవో యాదగిరి, సూపర్‌వైజర్లు లిటిల్‌ఫ్లవర్, ప్రసాద్, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్రకథ



ఖాళీ జాగ.. వేసేయ్ చెత్త

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో పోతుగల్ రహదారిలోని ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోతోంది. మెయిన్ రోడ్డుకు లోపల వున్న ఖాళీ ప్లాట్లు చెత్త కుప్పలను తలపిస్తున్నాయి. ఒక రకంగా డంపుయార్డులుగా మారి కంపు కొడుతున్నాయి. చెత్త, ప్లాస్టిక్ కవర్లు, సీసాలను పారవేయడంతో ఖాళీ స్థలాలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయి. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ, స్థానికులు ఖాళీ ప్రదేశాలలో చెత్తను వేస్తున్నారు. చెత్త వాహనాలను మారుమూల గల్లీల్లో తిప్పాలని కోరుతున్నారు.

సమాచారం

నేడు విద్యుత్ పరిష్కార వేదిక

గంభీరావుపేట: గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం వేదిక ఏర్పాటు చేయడం జరుగుతోందని సెస్ ఏఈ సిద్దార్థ్ తెలిపారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేదికలో సెస్ ఎండీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొంటారని తెలిపారు.

ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు

తంగళ్లపల్లి: పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 16 వరకు ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కాసుప వెంకటేశం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో సాయంత్రం 6 నంచి 7.30 గంటల వరకు ఆనాపానసతి ధ్యానం చేసే పద్ధతి, ధ్యానం వలన లాభాలు, పిరమిడ్ శక్తి గురించి తెలియజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు 76719 11782, 94403 78998, 99088 88605, 94403 05446లలో సంప్రదించాలని సూచించారు..

నర్సరీల పరిశీలన

ఇల్లంతకుంట: మండలంలోని జంగంరెడ్డిపల్లి, తాళ్లపల్లి గ్రామాల్లోని హరిత నర్సరీలను ఏపీవో చంద్రయ్య గురువారం పరిశీలించారు. వేసవికాలం సమీపిస్తున్నందున మొక్కలకు ఎండ తలగకుండా షేడ్‌నెట్లు ఏర్పాటు చేయడంతో పాటు, రోజుకు రెండుసార్లు నీరు పట్టాలని నిర్వాహకులకు సూచించారు.

వృథాగా మూలవాగు నీరు

కోనరావుపేట: మండలం నిమ్మపల్లిలోని మూలవాగు ప్రాజెక్ట్ నీరు వృథాగా పోతోంది. కుడికాలువ డిస్ట్రిబ్యూటరీ గేట్లు బిగుసుకుపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కుడి కాలువ ద్వారా 1500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుండగా గేటు మొరాయించడంతో మరమ్మతులు చేసేందుకు వీలుకాక ఇసుక బస్తాలు అడ్డుగా వేశారు. ప్రస్తుతం సాగు చేసుకుంటున్న వరి పొలాలు పొట్టదశలో ఉన్నాయని, నీటి వృథాను అరికట్టి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై కాళేశ్వరం ప్రాజెక్ట్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా నీరు వృథాగా పోకుండా అరికడతామని, వేసవికాలంలో గేట్లకు మరమ్మతులు చేపడుతామన్నారు.



ప్రాజెక్ట్ నుంచి వృథాగా పోతున్న నీరు

నిరుపేద వధూవరులకు వివాహం



నూతన వధూవరులతో నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు శ్రీనివాస్

వేములవాడఅర్బన్: వేములవాడలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఆర్యవైశ్య యువతీయువకులకు ఉచితంగా వివాహం చేసినట్లు సత్రం అధ్యక్షుడు బూస శ్రీనివాస్ తెలిపారు. కామారెడ్డికి చెందిన అర్జున్, వరంగల్ జిల్లాకు చెందిన మాధవికల వివాహం సందర్భంగా రెండు వందల మందికి భోజనం పెట్టినట్లు చెప్పారు. అంతేకాకుండా నూతన వధూవరులకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సామగ్రిని అందజేసినట్లు వివరించారు. సేవా కమిటీ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఉన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

కోనరావుపేట: మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు తనిఖీ చేశారు. అన్నం సరిపోక కొద్దిమంది విద్యార్థులు భోజనం చేయలేదని గుర్తించారు. దీంతో సంబంధిత నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేసి అందించాలని, అలాగే మెనూ ప్రకారం అందించాలన్నారు. విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

దేశపతికి అభినందనలు

సిరిసిల్లకల్చరల్: శాసనసభ్యుల కోటాలో శాసన మండలికి ప్రతిపాదించిన కవి, వాగ్గేయకారుడు దేశపతి శ్రీనివాస్ గురువారం నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న సందర్భంగా తెలంగాణ వికాస సమితి జిల్లా శాఖ, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు అసెంబ్లీ ఆవరణలో కలిసి అభినందనలు తెలిపారు. రామినేని ఫణి రాజరావు, చిలుముల జయవర్దన్ దేశపతిని శాలువాతో సత్కరించారు.

చెక్కులు పంపిణీ

గంభీరావుపేట: మండలంలోని సముద్రలింగాపూర్ గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, ఇద్దరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ మోతె రాజిరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రామానుజాగౌడ్, ఎంపీటీసీ పర్శరాములు, ఉపసర్పంచ్ దేవేంద్రం, నాయకులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురం గ్రామానికి చెందిన వనపట్ల జైపాల్‌రెడ్డికి రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మ్యాకల రవి, సర్పంచ్ కొండపల్లి వెంకటరమణారావు, మేర్గు శ్రీనివాస్, ఎర్రం రవి, సతీశ్, మల్లేశం పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు

తంగళ్లపల్లి: మండల వ్యాప్తంగా 49 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరైనట్లు గురువారం రెవెన్యూ అధికారులు తెలిపారు. తంగళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారులకు రూ.49,05,684 చెక్కులు మంజూరు కాగా త్వరలోనే ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

కేజీబీవీలో వీడ్కోలు

తంగళ్లపల్లి: మండలంలో పద్మనగర్ పరిధిలోని కస్తూర్బా బాలిక విద్యాలయంలో గురువారం స్పెషల్ ఆఫీసర్ ఏ.శ్యామల ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థినులకు వీడ్కోలు సంబరాలు జరిపారు. విద్యార్థినులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయినులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్ది, సేవాలాల్ తండాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి గురువారం ప్రారంభించారు. జెడ్పీటీసీ నర్సయ్య, సర్పంచ్ కిషన్‌రావు, ఎంపీటీసీ దుర్గవ్వ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ రావు, మల్లేశ్, నవీన్, కృష్ణ, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

బోరుబావికి భూమిపూజ

చందుర్తి: మండలంలోని మర్రిగడ్డ గ్రామంలోని పద్మశాలి కమ్యూనిటీ భవనం వద్ద బోరుబావికి ఎంపీపీ బైరగోని లావణ్య, జెడ్పీటీసీ నాగం కుమార్ గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దారం కావ్యశ్రీ, సెస్ డైరెక్టర్ పోన్నాల శ్రీనివాస్‌రావు, సింగిల్ విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, దూరం బాల్‌రెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు అనిల్ పాల్గొన్నారు.